# పునర్వసు నక్షత్రము

పునర్వసు నక్షత్రము 1, 2, 3 పాదములు మిధున రాశి యందు 4వ పాదము కర్కాటక రాశి యందు గలవు.

భాగ లిప్తలు

మిధున రాశి యందు

మొదటి పాదము 20. 00 నుంచి 23. 20 - కే

రెండవ పాదము 23. 20 నుంచి 26. 40 - కో

మూడవ పాదము 26. 40 నుంచి 30. 00 - హా

కర్కాటక రాశి

నాలుగవ పాదము 0. నుంచి 3. 20 - హీ

1. జనన సమయమున దశాధిపతి: గురుదశ 16 సంవత్సరములు

నక్షత్ర రాశ్యాధిపతి : 1, 2, 3 పాదములకు బుధుడు, 4వ పాదమునకు చంద్రుడు

2. నక్షత్ర గణము : దేవ

3. నాడి : ఆది నాడి

4. నక్షత్రము: సవ్య నక్షత్రము

5. జాతి : పురుష

6. నక్షత్ర అధిపతి: గురువు

7. జంతువు : పులి

8. వృక్షము: వెదురు

9. పక్షి: హంస

10. అది దేవత: అదితి

11. యోని: మార్జాల

12. జప సంఖ్య : 16, 000

13. నవధాన్యములు: శనగలు

14. ముఖము: తిరో

15. ఇష్ట దేవత : నమక పారాయణ

16. అదృష్ట నక్షత్రము: ఉత్తరాభాద్ర

sakalapoojalu

17. వ్యతిరేక నక్షత్రము: శ్రవణ

18. వేద నక్షత్రము: హస్త, ఉత్తరాషాడ

19. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష : పంచ ముఖి

20 అదృష్ట దిశ : 1,2,3 పాదములకు పడమర, 4వ పాదమునకు ఉత్తర

21. అదృష్ట వారము: 1,2,3 పాదములకు శుక్రవారము, 4వ పాదమునకు శని వారము

22. అదృష్ట రంగు : 1,2,3 పాదములకు పసుపు , 4వ పాదమునకు

తెలుపు

23. ఉంగరపు రాయి : 1,2,3 పాదములకు పచ్చ, 4వ పాదమునకు పుష్య రాగము

24. వర్ణం : బ్రాహ్మణ

25. అనుకూల నక్షత్రములు: 1,2,3 పాదములకు - అశ్విని, ఆరుద్ర, మఖ, అనూరాధ, మూల, ఉత్తరాభాద్ర, 4వ పాదమునకు, ఆహ్స్విని, కృత్తిక, పుష్యమి, ఉత్తర, మూల, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర

26. ప్రతికూల నక్షత్రములు: 1,2,3 పాదములకు - కృత్తిక, రోహిణి, ఆశ్లేష ఉత్తర, హస్త, ఉత్తరాషాడ, శ్రవణం, 4వ పాదమునకు - మృగశిర పుబ్బ, స్వాతి, విశాఖ

## పునర్వసు నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు,స్వభావములు

నక్షత్రములలో ఇది ఏడవ నక్షత్రం. శ్రీరామచంద్రుడు పుట్టిన నక్షత్రం. ఈ నక్షత్రము నందు జన్మించిన వారు అనేక విషయములు తెలిసిన వారి వుందురు, మిత్రులు ఎక్కువ, వీరు మానసికముగా బలహీనులు, విషయ వంచ లోలురు, ఆచార హీనులు, ఎల్లప్పుడు తిరుగు స్వభావము కలవారు, భార శరీరము కలవారు, కుటుంబము నందు అనుకూలత వుండదు, విద్య మూలముగా గౌరవింప బడుదురు, ప్రజాహిత కార్యములందు, గ్రంధ కర్తగాను అభివృద్ధి చెందెదరు . ఈ నక్షత్ర జాతకులు ఇతరుల విషయాలలో జోక్యము చేసుకోరు. అవసర సమయంలో ఇతరులను ఆదుకునే గుణము ఉంటుంది. సువర్ణము మీద ఆసక్తి ఉంటుంది. ధనుర్విద్య, తుపాకితో కాల్చడము వంటి అలసత కలిగించె విద్యల అందు ఆసక్తి అధికము. అభిప్రాయాలు, మతలు స్పష్టముగా ఉంటాయి. పరపతి బాగా ఉంటుంది. సమాజంలో ఉన్నత వర్గానికి నాయకత్వము వహిస్తారు పరపతి బాగా ఉపయోగపడుతుంది. పదిచయాలను కార్య సిద్ధికి ఉపయోగించుకుంటారు. స్వంత పనులకంటే ఇతరుల పనులకు సహాయపదతలరు. వివాహజీవితములో తలెత్తిన భేదాభిప్రాయాలను ప్రాధమిక దశలోనే సర్దుబాటు చెసుకోవడము వలన ప్రయోజనము ఉంటుంది. చెప్పినదె పదే పదే

చెప్పడము, అతి జాగ్రత్తలు, ఇతరులను అధికముగా నమ్మి కార్యభారము అప్పగించ లేని స్థితి వీరిని పిరికి వారుగా భావించే అవకాసము ఉంది. ఇవి ఈ నక్షత్రజాతకులకు సాధారాణ ఫలితాలు. సువర్ణము, ఆయుర్వేదము, ఎగుమతి వ్యాపారాలు కలసి వస్తాయి సౌకర్యవంతమైన ఉద్యోగాలలో స్థిరపడతారు సంతానానికి సంబంధించిన క్లేశము కొంతకాలము ఇబ్బంది పెడుతుంది.సమస్యలను పరిష్కరించ గలిగిన వ్యక్తిగా, వ్యక్తిత్వము కలిగిన వ్యక్తిగా, స్వయం శక్తి కలిగిన వ్యక్తిగా సమాజంలో గుర్తింపు ఉంటుంది. బాల్యము సుఖవంతముగా జరిగినా తరువాత సమస్యల వలయములో చిక్కుకుంటారు. నలభై నుండి ఏభై సంవత్సరాల తరువాత సమస్యల నుండి బయత పడి సుఖజీవితము కొనసాగించే అవకాశము ఉంది. స్త్రీలు అయినచో వీరికి దైవ భక్తి అధికము, సత్ప్రవర్తన గలవారై వుందురు, భర్త సౌందర్య వంతుడుగా ఉండును, సంతానము వలన సుఖము పొందెదరు. వదూవరులకు వివాహము నందు పునర్వసు ఏక నక్షత్రమైన పనికి రాదు, పునర్వసు నక్షత్రమునకు అంగారక దోషము లేదు, వివాహమునందు ఏక నాడి అయిన పనికి వచును. పునర్వసు నక్షత్రము నందు జన్మించిన స్త్రీకి హస్త, ఉత్తరాషాడ నక్షత్రము నందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

Sakalapoojalu